COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 29.10.2018

**వరద బాధితులను ఆదుకోవాలి. తక్షణం నష్టపరిహారం చెల్లించాలి**
**: సిపిఐ(ఎం) డిమాండ్**

జూలై నుండి ఇప్పటి వరకు పలుసార్లు కృష్ణా, గోదావరి, కుందు నది ఇతర నదులు, వాగులు వరదలు, ఉత్తరాంధ్రలో భారీవర్షాలు వచ్చి రాష్ట్రంలోని ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు, కర్నూలు తదితర జిల్లాల్లో పలు ప్రాంతాలలో లక్షలాది మంది ముంపుకు గురయ్యారు. పంట నష్టం తీవ్రంగా జరిగింది. ఇళ్లు దెబ్బతిన్నాయి. ఆస్థి నష్టం జరిగింది. ఉపాధి కోల్పోయారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం బియ్యం, బంగాళదుంపలు కొద్దిపాటి నిత్యావసర వస్తువుల మినహా ఎటువంటి ఆర్థిక సహాయం చేయలేదు. అధికార యంత్రాంగం దెబ్బ తిన్న ఇళ్ళు, పంట నష్టం వివరాలు సేకరించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు నిధులు విడుదల చేయకపోవడం దారుణం. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు నష్టపోయిన వారికి ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ బాధ్యత. గతం కంటే రెండు వేల రూపాయిలు అదనంగా సహాయం చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించి కూడా నయాపైసా ఇవ్వకపోవడం శోచనీయం.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దెబ్బతిన్న ఇళ్ళకు, ముంపుకు గురైన ఇళ్ళకు, దెబ్బ తిన్న పంటలకు, ఉపాధి కోల్పోయిన వారందరికీ తక్షణం ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తున్నాము.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి